# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 23 ఫిబ్రవరి, 2026 | పేజీలు :04


## శిశువు మృతికి సంతాప సూచకంగా కొవ్వొత్తుల ర్యాలీ



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున దేవాలయం వద్ద గత రెండు రోజుల క్రితం జరిగిన దారుణ ఘటనలో రజక (బీసీ) కుటుంబానికి చెందిన రెండు నెలల శిశువు దాడికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే ఈ దాడిని ఖండిస్తూ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో గ్రామ కూడలి వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో చిన్నారి మృతికి సంతాప సూచకంగా ఆదివారము కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ చిన్నారి మృతికి కారకులైన వారిని ఉరితీసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని బీసీ సంఘాల తరపున వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు, రజక కులస్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో ఎల్లమ్మ కుంట చెరువు?

కబ్జా కోరల్లో ఎల్లమ్మ కుంట చెరువు..?

రెడీ మిక్స్ నిర్మాణం పేరుతో కబ్జా..?

పట్టించుకోని అధికారులు..

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు అక్రమార్కులు కబ్జా పెడుతున్నారు. చివరికీ వాగులను, నీటి కుంటలను కూడా వదిలి పెట్టకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టి, ఆనవాలు లేకుండా చేస్తున్నారు. కోట్లు విలువైన




భూములలో నిర్మాణాలు వెలుస్తున్నాయి. భూముల ధరలకు రెక్కలు రావడంతో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో ఎక్కడ భూమి ఖాళీగా కనిపిస్తే అక్కడ అక్రమార్కులు పాగా వేస్తున్నారు. కబ్జా చేసే వారంతా రాజకీయ నాయకుల అండదండలు ఉన్న బడా పెట్టుబడుదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులే కావడంతో అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులోని ఎల్లమ్మ కుంట చెరువు పరిసరాల్లో ఓ రెడీ మిక్స్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. దీనికి గాను ఎల్లమ్మ కుంట చెరువును కబ్జా చేసి రోడ్లు వేసి అందులో నుంచే రాకపోకలు కొనసాగిస్తున్నారు. రోజురోజుకీ చెరువును ఎవరు పట్టించుకోకపోవడంతో చెరువు చిన్నబోయి ఆనవాళ్లు కోల్పోయే పరిస్థితికి చేసుకొంది. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని చుట్టు పక్కల రైతులు వాపోతున్నారు.



ఇంకొన్నాళ్లకు చెరువు ఆనవాళ్లు కనబడకుండా పోతుందేమో అని ప్రజలు ఊహించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాయకులు పట్టించుకోని ఎల్లమ్మ కుంట చెరువు కింద ఉన్న రైతులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్రభుత్వ భూమిని కాపాడాలి...**

ప్రభుత్వ భూములకు అధికారుల పర్యవేక్షణ కొరవడి పెద్ద సంఖ్యలో భూములు కబ్జాకు గురవుతున్నాయి. ఆక్రమణకు గురైన భూములపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితి లేదు. చెరువులో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని, ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ప్రజలు ఉద్యమాలు చేపట్టే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

## ఇంద్రిమ్మ ఇళ్ల నిర్మాణానికి

# ఎఇ శశికాంత్ అడ్డంకి

**ప్రజాపక్షం/సిర్పూర్ (యు)/ జైనూర్:** పేదల సొంతింటి కలను సాకారం చేసే ఇంద్రిమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎఇ శశికాంత్ నిర్లక్ష్యం అడ్డంకిగా మారింది. సిర్పూర్ (యు) మండలంలోని పులరా గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న ఇళ్లకు సంబంధించి సాంకేతిక ప్రక్రియను పూర్తి చేయడంలో ఆయన జాప్యం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణ దశలు పూర్తయినప్పటికీ, తదుపరి అనుమతులు మంజూరు చేయడంలో ఎఇ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టిన తర్వాత పంచాయతీ కార్యదర్శి ఆ ఫోటోలను అంతర్జాలంలో అప్‌లోడ్ చేయాలి. అనంతరం ఎఇ తన లాగిన్ ద్వారా ఆ ఫోటోలను పరిశీలించి ఆమోదించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఈ నెల 4వ తేదీన పులరా పంచాయతీ కార్యదర్శి ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. అయితే 20 రోజులు గడుస్తున్నా ఎఇ శశికాంత్ మాత్రం వాటిని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి




**ప్రజాపక్షం/గొల్లపల్లి :** గ్రామీణ ప్రాంతాల్లోని ఎంతోమంది క్రీడాకారులు ఉంటారని అలాంటి వారిలోని క్రీడా నైపుణ్యం,ప్రతిభను గుర్తించాల్సిన అవసరం ఉందని సర్పంచ్ కాసారం భవాని అరవింద్ గౌడ్ అన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాఘవపట్నం గ్రామంలో గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సాహించాలని గ్రామంలోని వాలీబాల్ క్రీడాకారులకు సర్పంచ్ జెర్సీలు (క్రీడా దుస్తులు)టీ షర్ట్స్ ,వాలీబాల్ ,నెట్ , ఫ్లడ్ లైట్స్ ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించడం ద్వారా ఎంతోమంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రతిభగల క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలు ఉన్నారని వారిని వెలికి తీయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు .క్రీడాకారులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో మెలగాలన్నారు.రాబోయే రోజుల్లో మండల స్థాయి ,జిల్లా స్థాయిలో ఆడుతూ మన ఊరికి మండలానికి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ క్రీడాకారులను కోరారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్,చందోలి వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు తాజుద్దీన్,గంగాదేవి పల్లి సర్పంచ్ జలంధర్,ఉప సర్పంచ్ రవి,వార్డు సభ్యులు తిరుపతి గౌడ్,గంగాధర్,మధు ,శ్రీకాంత్ ,గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జగిత్యాల కవి వోదెల గంగాధర్‌కు సన్మానం




**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జనజాగృతి కళాస మితి కవి సాయంత్రం సోషల్ మీడియా గ్రూపు 8వ ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్ నాచారంలోని ప్రతిభ పాఠశాలలో ముక్కెర సంపత్ అధ్యక్షతన ఆది వారం జరిగిన కార్యక్రమంలో జగిత్యాల పట్టణానికి చెందిన కవి వోదెల గంగాధర్ ని శాలువా, జ్ఞాపికలతో ఘనంగా అతిథులు సన్మానించారు. వోదెల గంగాధర్ జిల్లా గ్రామీణాభివృద్ధి కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. హాజ రైన ముఖ్య అతిథి ఐ.ఏ.ఎస్. అధికారి శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతు జాతిని, సమాజాన్ని తట్టి లేపేది కవులే నని, సమాజం స్థితి గతులను మార్చే శక్తి రచయితలకు ఉన్నదని, ఇలాగే కవులు, రచయి తలు,కళాకారులు కృషి చేయాలని అన్నారు. సినీ గేయ రచయితలు మిట్టపల్లి. సురేందర్, మౌనశ్రీ మల్లిక్, అరుణోదయ నిర్మల,మందాడి. సుధాకర్ రెడ్డి ఇంకా పలువురు ప్రముఖులు మాట్లాడటం జరి గింది. రెండు రాష్ట్రాల నుండి కవులు,రచయితలు తది తరులు పాల్గొనడం జరిగినది. వోదెల గంగాధర్ కవిని జిల్లాకి చెందిన మార విజయలక్ష్మి, గుండేటి రాజు,మాడిశెట్టి శ్రీనివాస్, వెన్న మహేష్, రామగిరి రమేష్,అయిత అనిత,బండి విజయ్, పులి శ్రీను, నాలువల అశోక్ ఇంకా పలువురు అభినందించారు.

## వేంపేట్‌లో ఫాగింగ్



**ప్రజాపక్షం/ మెట్‌పల్లి :** ఫిబ్రవరి 23 మెట్పల్లి మండలం వేంపేట గ్రామంలోఆదివారం ఈ కార్య క్రమాన్ని గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు జెల్ల శ్రీనివాస్ యాదవ్, బక్కి సోని కళ్యాణ్, గోరుమంతుల రఘు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లి శేఖర్ గౌడ్ పాల్గొని ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ స్ప్రే చేయించారు. గ్రామంలో పరిశుభ్రత, దోమల నియంత్రణకు తీసుకున్న ఈ చర్యను గ్రామస్తులు అభినందించారు.

## మైలారం లింబాద్రికి ఘన సత్కారం

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణ కిరాణా వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చైతన్య నగర్‌లోని సంఘ భవనంలో చైర్మన్ మైలా రపు లింబాద్రి ని ఘనంగా సన్మానించారు.అలాగే 26వ వార్డు కౌన్సిలర్ బోడ్ల రమేష్‌ను కూడా శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ "నేను కూడా ఒక వ్యాపారవేత్తనే. వ్యాపారవేత్తలకు ఎదురయ్యే కష్టాలు నాకు బాగా తెలుసు. మీ సమస్యలను అర్థం చేసుకుని ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిరాణా వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు దొంతుల సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శి కంభం పాటి వీరేశం, ఉపాధ్యక్షుడు కుదుముల సాయన్న, ఏజెన్సీ సంఘం అధ్యక్షుడు దొంతుల సంతోష్, చాడ సురేష్, జొన్న శ్రీనివాస్, సంఘ కార్యవర్గ సభ్యులు, వ్యాపారవేత్తలు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి

**ప్రజాపక్షం/రాయికల్ :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాయికల్ పట్టణానికి చెందిన ముచ్చర్ల సుదర్శన్ రెడ్డి,కొడిమ్యాల రమ కుటుం బాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం పరా మర్శించారు.మృతి పట్ల వివరాలు తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట కౌన్సిలర్ రాకేష్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజా రెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,నాయకులు తంగేళ్ల రమేష్,కడకుంట్ల నరేష్,మున్ను,పొన్నం శ్రీకాంత్, ఎద్దండి లింగా రెడ్డి,బాపురపు రాజీవ్, కాశవేని రాజేష్,శివ,తదిత రులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడాకారులకు జెర్సీలు అందజేత




**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చందోలి గ్రామంలో గల యువ తను వాలీబాల్ క్రీడల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో గొప్ప మనసుతో ముందుకు వచ్చి గ్రామంలోని క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారికి అండగా నిలిచిన ఎల్ఐసి ఏజెంట్ ఎనుగుర్తి వెంకటస్వామి వాలీబాల్ క్రీడాకారులకు జెర్సీలను (క్రీడా దుస్తులు )ఆదివారం అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి దోహదప డతాయని, క్రమశిక్షణ జట్టు భావం ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని యువత చదువుతోపాటు ఆటలపై ఆసక్తి కనబరచాలని ఆయన పిలుపునిచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభగల క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని వారిని వెలికి తీయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రమశిక్షణతో మెలిగి భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో ఎదిగి కన్న ఊరికి జిల్లాకు మంచి పేరు తేవా లని ఆకాంక్షించారు.అనంతరం గ్రామ క్రీడాకారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఎల్ఐసి వెంకటస్వామికి క్రీడాకారులు హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కుల పావని దస్తగిరి,ఉప సర్పంచ్ దొనకొండ గంగాధర్,గ్రామ పెద్దలు,యువకులు ,క్రీడాకారులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు ఆర్థిక సాయం



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** అనారోగ్యంతో తల్లి దండ్రులు ఇద్దరు చనిపోయి వారి పిల్లలు అనాథల య్యారని సమాచారం తెలుసుకున్న జగిత్యాల జిల్లా కేంద్రంకు చెందిన సామాజిక సేవకులు సూరజ్ శివ శంకర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 12 వేల రూపా యలు అనాథ పిల్లల వద్దకు వెళ్లి అందించారు. పెద్ద పెల్లి మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన కుదు దుల రవళి తల్లిదండ్రులు చనిపోయారు కొత్తపెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న రవళి వద్దకు వెళ్లి 6000 అందించారు. వేములవాడ పట్టణం లోని సుభాష్ నగర్ కు చెందిన వెంగళ నవీన్ అనే భవన నిర్మాణ కార్మికుడు గత మూడు నెల క్రితం పని చేసే చోట కిందపడి కాలుకు దెబ్బలు తగిలి తాగడంతో అనారోగ్యం ఇటీవల మరణించాడు. మృతునికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు సొంత ఇల్లు లేక ఇంటి యజమాని ఇంట్లో నుండి వెళ్ళగొట్టడంతో సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ కాలనీలో ఉన్న అంబా బాయి గుడి వద్ద గల ధర్మశాలలో ఆశ్రమం పొందారు. సూర్య శివశంకర్ వారి వద్దకు వెళ్లి తల్లి పిల్లలకు 6000 వేలు రూపాయలు అందించారు. ఈ కార్యక్ర మంలో బంధువులు,తదితరులు ఉన్నారు.

## ఘనంగా లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం




**ప్రజాపక్షం/రాయికల్:** రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో ఆదివారం నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో,గ్రామ ప్రజల సౌజన్యంతో మహా అన్నదానం,రథోత్సవం తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు. స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి, జగిత్యాల జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. యాచమనేని గంగారావు–రాధమ్మ జ్ఞాప కార్థం కుటుంబ సభ్యులు అన్నదాన వితరణ చేపట్టగా, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన రోజు నుండి యువ మిత్ర యూత్ సభ్యులు భక్తులకు త్రాగునీరు అందిం చారు. ఈ సందర్భంగా సేవలందించిన వారందరికీ గ్రామ పాలకవర్గం తరఫున, గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ గుర్రం మహేందర్ భావన, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి, నాయకులు జక్కుల చంద్రశే ఖర్, జక్కుల సాగర్, ఏనుగు ముత్యం రెడ్డి నలువాల రాము కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన బిక్కినేని భాగ్యమ్మ మల్లల్ రావు కుమా రుడి వివాహ వేడుకలు ఆదివారం జరిపించగా ఈ వివాహ వేడుక లకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

## మార్కండేయ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మండలంలోని కుస్తాపూర్ గ్రామంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పద్మశాలి కుల బాంధవులు గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొని పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెల్లా రాజు ఉపసర్పంచ్ మహిపాల్, సంఘ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ సభ్యులు గంగాధర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, రామాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, తదితరులున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నిరసన



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** కామారెడ్డి లో భారతీయ జనతా పార్టీ కార్యాలయం స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పై జరిగిన దాడి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అరెస్ట్ అమానుషమని వీవీ రావు పేట బిజెపి నాయకులు అన్నారు. ఈ మేరకు ఆదివారం వేంపల్లి వెంక ట్రావు పేట గ్రామ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి సర్పంచ్ గుగ్గవత్ రాజేందర్, నాయకులు ప్రశాంత్ నరేష్,రాజేం దర్, రాజేశం ,రంజిత్ ,మహేష్ ,అశోక్, పన్నాల శ్రీని వాస్,వెంకటి, తదితరులున్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మ హత్య

**ప్రజాపక్షం/మల్యాల :** మానసిక క్షోభకు గురై ఉరేసుకొని వ్యక్తి ఆత్మ హత్య కు పాల్పడిన ఘటన జగిత్యాల మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకొంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బల్వంత పూర్ గ్రామానికీ చెందిన కొను బక్కయ్య (53)గత కొన్ని రోజులుగా మానసిక వ్యాధితో బాధ పడుతూ కొన్ని సార్లు ఆత్మ హత్య చేసుకోవడానికి ప్రయ త్నించినట్లు వివరించారు.ఈ క్రమంలో శనివారం రాత్రి ఇంట్లో నుండి వెళ్ళి పోయి ఆదివారం ఉదయం అదే గ్రామం లోని హార్వె స్టర్ కు త్రాడు తో ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు.మృతుడి భార్య రాజేశ్వరి పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్ పరిశీలన



**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ పోలీస్ స్టేషన్ లోని ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల స్ట్రాంగ్ రూమ్‌ను ఆదివారం ఆకస్మికంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యశాఖ అధికారి టి. రవి కుమార్ పరిశీలించారు. పశ్న పత్రాలను భద్రపరిచిన గదిని కూడ ఆకస్మికంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యశాఖ అదికారి రవి కుమార్ పరిశీలించారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు చాలా పకడ్బందిగా నిర్వహించాలని చీప్ సూపరింటెండెంట్ లకు, డిపార్మెంటల్ ఆఫీసర్‌లకు తగు సలహాలు, సూచనలు అందించారు. పరీక్షలు పరంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రం లోని కెసిఆర్ కాలనీకి చెందిన ఎర్రోల్ల లక్ష్మయ్య (75) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని కెసిఆర్ కాలనీ నుండి టివిఎస్ ఎక్సెల్‌పై కమ్మర్‌పల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో 63వ నెంబర్ జాతీయ రహదారిపై కెసిఆర్ కాలనీ కమాన్ సమీపంలో మోర్తాడ్ వైపు నుండి కమ్మర్‌పల్లి వైపు వస్తున్న టాటా టిగోర్ కారు డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా వాహనం నడుపుతూ వచ్చి లస్మయ్య టివిఎస్ ఎక్సెల్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంతో లక్ష్మయ్య రోడ్డుపై పడిపోయి తలకు రెండు కాళ్లకు, ముఖ భాగానికి గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయమై మృతుని కుమార్తె వసంత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతం

**ప్రజాపక్షం/ఎడపలి :** ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో ఆదివారం 7వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రం శివారులోని గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రానికి ఉదయం నుంచే విద్యార్థులు, తల్లిదండ్రులు భారీగా చేరుకున్నారు. ఈ పరీక్షకు సంబంధించి మొత్తం 380 విద్యార్థులను కేటాయించగా, 349 మంది విద్యార్థులు హాజరయ్యారు. 31మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ గంగా శంకర్ వెల్లడించారు. పరీక్ష కేంద్రం వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

# నేటి నుంచి సర్పంచులకు శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం / జన్నారం :** మంచిర్యాల జిల్లా ముల్కల్ల లోని ఐజా ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నుంచి 27వ తేదీ వరకు సర్పంచులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జన్నారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పేరం శ్రీనివాస్ తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు ఈ శిక్షణకు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధి, పంచాయతీ రాజ్ చట్టాలు, పాలనపరమైన అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల నిర్వహణ, నిధుల వినియోగం, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు ఈ తరగతులు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. సర్పంచులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

# బాధిత రజక కుటుంబానికి జెఎసి అండ

సిద్ది రమేష్ యాదవ్

**ప్రజాపక్షం / చెన్నూర్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా కుల వివక్షతో నిరుపేద రజక కుటుంబంపై జరిగిన దాడిలో పసిపాప మృతి చెందడం అత్యంత అమానుషమని తెలంగాణ బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఎసి నాయకులు సిద్ది రమేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన సమాజాన్ని కలిచివేసే విధంగా ఉందని, కుల అహంకారంతో అమాయకులపై దాడులు చేయడం అనాగరిక చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తమ జెఎసి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులను కాపాడే ప్రయత్నం చేసినా లేదా పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేసి వ్యవహారాన్ని పక్కదారి పట్టించినా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు. పసిపాప మృతి ఘటనపై న్యాయ విచారణ జరిపి ప్రభుత్వం బాధ్యులను శిక్షించాలని, అణగారిన వర్గాలపై జరిగే అన్యాయాలను సహించేది లేదని స్పష్టం చేశారు.

# కోతులను తరిమేందుకు వినూత్న ప్రయోగం



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని న్యూ పోచంపాడ్‌లో కోతుల బెడదను అరికట్టేందుకు గ్రామ సర్పంచ్, ప్రజలు కలిసి ఒక వినూత్న ప్రయోగాన్ని చేపట్టారు.గ్రామంలో రోజు రోజుకు కోతుల సంఖ్య పెరిగిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ క్రమంలో చింపాంజీ వేషధారణతో కోతులను భయపెట్టి ఊరి నుండి అడవిలోకి తరిమివేయడం విశేషం. గ్రామంలో కోతులు పంట పొలాలపై పడి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, ఇళ్లలోని దూరి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడమే కాకుండా మనుషులపై దాడులు చేస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇంటిపై కప్పులను పాడుచేయడం, నీటి ట్యాంకులు మరియు కరెంటు స్తంభాల వైర్లను తెంపివేయడం వంటి చర్యలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందని తెలిపారు.గ్రామంలో కోతులతో పాటు కుక్కల బెడద కూడా విచ్చలవిడిగా పెరిగిపోతోందని, పంటలకు రక్షణ లేకుండా పోతోందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సమస్య నుండి విముక్తి పొందేందుకు చింపాంజీ వేషధారణ వేసి కోతులను విజయవంతంగా అడవిలోకి పంపగలిగారు.ఈ వినూత్న కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ శ్రీనివాస్,ఉప సర్పంచ్ మల్లయ్య,వీడిసి సభ్యులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు నూతన కమిటీ



**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలం రెండ్లగూడ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామస్తులు ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల హిందూ వాహిని, శివాజీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించడం ద్వారా యువతలో దేశభక్తి భావాలను పెంపొందించడమే తమ లక్ష్యమని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా సుభాష్ రెడ్డి, అల్లం నరేష్, చేటుపల్లి సత్యం, నెమలికొండ ఆశరాజ్ నియమితులయ్యారు. అధ్యక్షునిగా మొటపలుకుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా కస్తులపురి నరేష్, కోశాధికారిగా మెంగాని మహేష్ యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా మహ్మద్ ఆషిఫ్, మాసం రవికిరణ్, సభాధ్యక్షులుగా అల్లం రవి, అల్లం వెంకటరాజం ఎన్నికయ్యారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలంతా పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒడిపెల్లి రాజేష్, అత్తే రఘు, దండగని శ్రీధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆలోచనా దినోత్సవం




**ప్రజాపక్షం / రెబ్బన :** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బన మండలంలోని గోలేటి సింగరేణి ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రపంచ ఆలోచనా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బెల్లంపల్లి ఏరియా ఇన్చార్జి జనరల్ మేనేజర్ ఎం. నరేందర్ ముందుగా బడెన్ పవెల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రపంచ స్కౌట్ ఉద్యమ స్థాపకుడు బడెన్ పవెల్ జన్మదినం పురస్కరించుకుని 165 దేశాల్లో ఈ ఆలోచనా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం. శ్రీనివాస్, హెచ్‌ఎం అర్లారెడ్డి, స్కౌట్ మాస్టర్ భాస్కర్, గైడ్ కెప్టెన్ కరిష్మా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'మన్ కీ బాత్' వీక్షించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/బైంసా :** భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి నిర్వహిస్తున్న మన్ కీ బాత్ 131వ ఎపిసోడ్ బూత్‌లో వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని ముథోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు "మన్ కీ బాత్" కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు.

## విద్యార్థులు సేవాభావంతో ముందుకెళ్లాలి

సర్పంచి నరేష్




**ప్రజాపక్షం/మోర్తాడ్ :** విద్యార్థులు సేవాభావంతో ముందుకెళ్లాలని, ఎన్‌ఎస్‌ఎస్ శీతకాల శిబిరంలో విద్యార్థుల సేవలు అభినందనీయమని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ పుప్పాల నరేష్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శీతకాల శిబిరంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలో మూడనమ్మకాలకు వ్యతిరేకంగా, డ్రగ్స్ నివారించడమే ధ్యేయంగా వారు నినాదాలు చేశారు. ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామంలోని చింతచెట్ల వద్ద విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. ఈ మేరకు సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ.. ప్రజలకు పలు విషయాల్లో విద్యార్థులు అవగాహన కల్పించడం, సేవ కార్యక్రమాల్లో పాల్గొనడం హర్షించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సదానంద గౌడ్, పంచాయతీ సెక్రెటరీ మహిపాల్, కారోబార్ సుధాకర్, ప్రైమరీ హెల్త్ అధికారిని శ్రీలేఖ, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంఘాల గ్రూపులు, పంచాయతీ సిబ్బంది, అద్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సిబ్బందికి పాలిసెట్‌పై అవగాహన సమావేశం

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది నందిపేట్, ఆలూరు, ఆర్మూర్, డొంకేశ్వర్, భీంగల్, మాక్లూర్ మండలాల్లోని వివిధ పాఠశాలలను సందర్శించి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నందిపేట్‌లో గల మూడు సంవత్సరాల మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్‌సైన్స్ డిప్లమా కోర్సుల గురించి వివరించారు. పాలిసెట్ ద్వారా అడ్మిషన్ పొందే విధానం, విద్యార్థుల అభివృద్ధి, సత్వర ఉపాధి గురించి తెలంగాణ సాంకేతిక విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలపై పాఠశాల పేరెంట్ టీచర్స్ సమావేశంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. రాజ్ కుమార్, హెచ్ఒడిలు లావణ్య, కిషోర్, లక్ష్మణ్ శాస్త్రి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** విద్యాబుద్ధులు నేర్చుకున్న పూర్వ విద్యార్థులు 50 ఏళ్ల తర్వాత ఒకేచోట అపూర్వ కలయిక. ఆర్మూర్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ (బాలుర)లో 1975–76లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 50 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలిసారు. పట్టణంలోని క్షత్రియ మినీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గోల్డెన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 50 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట కలిసి పాత రోజులోల జరిగిన విద్యాభ్యాసంపై చర్చించుకున్నారు.

# భక్తిభావం, ధర్మ మార్గంలో నడవాలి



ప్రజాపక్షం/బోధన్‌: ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ధర్మ మార్గంలో నడవాలని పిట్ల కృష్ణ మహారాజ్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా బోధన్‌లో శ్రీ కోట మైసమ్మ సైత లక్ష్మీ నరసింహా స్వామి 14వ వార్షిక బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యజ్ఞం, పంచామృత పల రసాభిషేకం, మూలమంత్ర, హవనం, అన్న ప్రసాద కార్యక్రమాలు వేద పండితులు ప్రవీణ్ మహారాజ్ ఆలయ వ్యవస్థాపకుడు పసుపు లేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ పాటి ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు పిట్ల కృష్ణ మహారాజ్ మాట్లాడారు. ప్రతి తల్లి శివాజీని పెంచినట్లు జిజియా మాతలాగా ఆదర్శంగా ఉంటూ తమ పిల్లలను సత్ప్రవర్తనతో పెంచాలన్నారు. ఈ సందర్భంగా అన్నదాత గురుదువార్ లక్ష్మీ రాజేశ్వరిని సన్మానించారు. సోమవారం రథోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అవినాష్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, నిమ్స్ డైరెక్టర్ సత్యగౌడ్, పి.లోకేష్, కొన్నికోలిపాక బాలరాజు, గుంత గంగాధర్, రాజుల దేవి పవన్ కుమార్ సుధాకర్ చారి, అశోక్ కులకర్ణి, ఎనుగంటి గౌతమ్, అనిల్, కిషోర్, కృష్ణ, సుదర్శన్, జనార్దన్, దిగంబర్, గంగాధర్, ఉదయ్, ఈశ్వర్, సంతోష్, అబ్బయ్య, భూమేష్, భాస్కర్, సాయిరాం, కుమార్ పాల్గొన్నారు.

## మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొలగాని శ్రీనివాస్

ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ కార్పోరేషన్ మేయర్ ఎన్నికైన కొలగాని శ్రీనివాస్ ఆదివారం మున్సిపల్ కార్యాలయంలోని ఆయన చాంబర్ లో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాబోయే వేసవిలో ప్రజల త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు తొలగించడం, సమ్మర్ ఆక్షన్ ప్లాన్ లో భాగంగా విలీన గ్రామాల డివిజన్ల కు రూ. 49 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు పరిపాలనాపరమైన మంజూరు ఫైల్ పై మొదటి సంతకం చేశారు. పదవికి సహకరించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంధర్ రావుకు,జాతీయ, రాష్ట్ర నాయకులకు, నగర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పాలకవర్గ సభ్యుల సహకారంతో రాబోవు 5 సంవత్సరాల్లో 66 డివిజన్ల అభివృద్దే ధ్యేయంగా పని చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## నేడు యథావిధిగా ప్రజావాణి: కలెక్టర్

ప్రజాపక్షం/కరీంనగర్: ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా సోమవారం నుంచి కొనసాగించ నున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చట్ట సభల్లో యాదవులకు రిజర్వేషన్స్ కల్పించాలి



ప్రజాపక్షం/రాయికల్ : జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ నాయకత్వం లో హైదరాబాద్ లో ఈనెల28 న జరిగే దక్షిణ భారత యాదవ ప్లీనరీ ని విజయవంతం చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బల్యం మల్లేష్ యాదవ్ అన్నారు.ఆదివారం రాయికల్ ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారం ద్వారానే యాదవులకు, బిసి లకు గుర్తింపు లభిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులకు, బి.సిలకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించాలని అన్నారు.తెలంగాణ లో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి 500 కోట్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన గొర్రెల, మేకల, పశువుల కాపరులకు నెలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు.హక్కుల సాధనకై ఉద్యమించాలని ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈనెల28 హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ భారత దేశ యాదవ ప్లీనరి కి జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని,ఆత్మగౌరవాన్ని చాటాలని కోరారు.ఈ కార్యక్రమం లో యాదవహక్కుల పోరాట సమితి ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,యూత్ రాష్ట్ర కార్యదర్శి గంగుల శ్రీనివాస్ యాదవ్, జక్కుల స్వామి యాదవ్,కాశవేని రమేష్ యాదవ్,గంగాధర్ యాదవ్,రెడ్డి యాదవ్,వేల్పుల రాజ గంగారాం యాదవ్,పీలి మల్లేషం యాదవ్,సతీష్ యాదవ్, పాల్గొన్నారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



ప్రజాపక్షం/ఎడపల్లి: ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుకా ఎల్లమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఆదివారం కన్నుల పండువగా ముగిసింది. స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ వేడుకలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆదివారం ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో వేద పండితులు వివిధ రకాల పూజలు నిర్వహించారు. గణపతి పూజతో ప్రారంభమై, సుప్రభాత సేవ, గణపతి గౌరి పూజ, హోమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవత కర్తన్యాస, కరణ్యాసా సహిత యంత్ర విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన, నేత్రోన్మీలనం కార్యక్రమాలను వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి విగ్రహాన్ని గ్రామ పుర వీధుల్లో ఊరేగించగా, భక్తులు మంగళహారాతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రేణుకా ఎల్లమ్మ అమ్మవారితో పాటు జమదగ్ని విగ్రహ ప్రతిష్టను కూడా నిర్వహించినట్లు పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ దుబ్బాక సావిత్రి రవీందర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మహేష్ గౌడ్, కె. పరశురామ్ గౌడ్, పి.సంజీవ్ గౌడ్, జి.బాల్‌రాజ్ గౌడ్, పెద్ద గంగాధర్ గౌడ్, వి.సత్తెగౌడ్, చిన్న గంగాదర్ గౌడ్, సాయాగౌడ్, విటల్ గౌడ్, బంగారి బాలగౌడ్, శంకర్ గౌడ్, ఇంద్రల పరుశురాం గౌడ్, చంద్రగౌడ్, అశోక్; కృష్ణ ముదిరాజ్, సాయిలు, సాయన్న గౌడ్, సంఘం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు పక్షాన పోరాడితే అక్రమ కేసులా ?

రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ధ్వజం

నాయకులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు




ప్రజాపక్షం/భీమ్‌గల్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని రైతుల సమస్యలపై పోరాడుతున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురి చేస్తోందని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుని కాంగ్రెస్ ప్రభుత్వం 32 మంది రైతులపై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ నల్ల జెండాలు నల్ల దుస్తులతో నిరసన తెలిపారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రైతులతో కలిసి పోలీస్‌స్టేషన్‌కు తరలివెళ్లారు. పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న వేముల ఎస్సై సంజీవ్ నోటీసులు అందజేశారు. నోటీసులు అందుకుని వేముల పోలీసులు పెట్టిన అక్రమ కేసులపై అసహనం వ్యక్తం చేశారు. పోలీసుల అనుమతి తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు.

**రైతుబంధు ఏది ? భరోసా ఏది ?**

సుమారు 57 వేల మంది రైతులకు నేటికి రైతుబంధు అందలేదని, వరికి బోనస్ ఇస్తామన్న హామీ అటకెక్కిందని విమర్శించారు. సాగు సమయంలో యూరియా అందక రైతులు అల్లాడుతుంటే వారి పక్షాన పోరాడుతున్న 32 మంది రైతులు, పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిప్పడం దుర్మార్గమన్నారు. మహిళలకు తులం బంగారం, పెన్షన్ వంటి ఎన్నికల హామీలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

**సవాల్ చట్టం రేవంత్‌రెడ్డికి చుట్టమా ?**

డిసెంబర్ 18, 2024 న ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి రాజ్‌భవన్ ఎదుట ధర్నా విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మహిళలకు తులం బంగారం, పెన్షన్ పథకాలను అమలు చేయాలని, వంద కేసులు పెట్టినా భయపడే ప్రసక్తి లేదని, రైతుల కోసం , ప్రజల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## గ్రామపంచాయతీలోకి అక్రమంగా ప్రవేశించిన వ్యక్తులపై కేసు నమోదు

ప్రజాపక్షం/మల్యాల : జగిత్యాల జిల్లా మల్యాల మండలం లంబాడి పెల్లి గ్రామ లో శనివారం రాత్రి గ్రామ పంచాయతీ లోపలికి అక్రమంగా ప్రవేశించి చనిపోయిన కుక్క మృత దేహాన్ని ఉంచి , అట్టి విషయాన్ని లంబాడి పెల్లి వాట్సాప్ గ్రూప్ లో పెట్టి ఆ విషయాన్ని వైరల్ చేశారని పంచాయతీ కార్యదర్శి శౌరి ఫిర్యాదు మేరకు గోనెపల్లి మధు ఎం డి ఆరిఫ్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/రాయికల్: అల్లీపూర్ గ్రామానికి చెందిన కట్ట గంగన్న ఇటీవల అనారోగ్యంతో సౌదీలో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న అల్లీపూర్ గ్రామానికి చెందిన సౌదీ సంఘం మిత్రులు తమవంతుగా ఆదివారం అతని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు.విరాళాల ద్వారా సేకరించిన నగదు రూపాయలు 136830/ మృతుని భార్య సప్న పిల్లలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అల్లీపూర్ లో అందుబాటులో ఉన్న సౌదీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన సర్పంచ్‌ల ఫోరం



ప్రజాపక్షం/నందిపేట్: దుబాయ్‌లో గుండెపోటుతో కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబానికి నందిపేట్ సర్పంచ్‌ల ఫోరం తగిన సహాయం అందజేసింది. లక్కంపల్లి గ్రామానికి చెందిన పస్క రాజు గుండె పోటుతో మృతి చెందాడు. అతని కుటుంబానికి షేర్ వార్ టెక్నాలజీ వారితో చర్చించి నష్టపరిహారం ఇప్పించారు. అంతేకాకుండా సర్పంచ్‌ల ఫోరం తరపున 18 వేలు ఇచ్చి శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో నందిపేట్ సర్పంచ్ ఎర్రం లింగం, ధర్మన్న, సంతోష్ గౌడ్, శ్రీకాంత్, మురళి పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారికి బోనాల ఊరేగింపు



ప్రజాపక్షం/నందిపేట్ : నందిపేట్ మండల కేంద్రంలో అయిలాపూర్ గ్రామంలో అన్ని కులాల వారు మహాలక్ష్మి అమ్మవారి బోనాలను ఊరేగింపు తీశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి గ్రామాన్ని అందరికి మంచిగా చూడాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాభివృద్ధి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.